# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 3 | జూన్ | 2024 | పేజీలు : 8




## దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

జిల్లా కలెక్టర్

అద్వైత్ కుమార్ సింగ్

అభివృద్ధి సంక్షేమ పథకాలపై

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఘనంగా తెలంగాణ రాష్ట్ర

అవతరణ దినోత్సవ వేడుకలు



4 లో



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

వరంగల్ టౌన్, జూన్ 2, మేజర్ న్యూస్: వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రావీణ్య పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల మిగతా 2లో..

# అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా

- ప్రజల ఆశలు, ఆకాంక్షలకే పెద్ద పీట
- రైతు సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం
- మహాలక్ష్మీ పథకం ద్వారా 1 కోటి 96 లక్షల 32 వేల 110 మంది మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచిత ప్రయాణం
- 161 కొనుగోలు కేంద్రాల ద్వారా 81వేల 379 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేశాం
- 500 రూపాయల గ్యాస్ పథకం ద్వారా 226 లక్షల సబ్సిడి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 02, మేజర్ న్యూస్ : ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం అరంభమైందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ సిక్తా ప ట్నాయక్ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతర జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించి నేటి తో పదేండ్లు నిండాయని చెప్పారు. రాష్ట్ర మంతటా దశాబ్ధి వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న సందర్భంలో హనుమకొండ జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు మిగతా 2లో..



# అంకిత భావంతో పనిచేస్తున్నాం

లక్ష 30 వేల దరఖాస్తులను స్వీకరించాం

నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాం

జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్ జూన్ 02,మేజర్ న్యూస్ సూర్య :అంకిత భావంతో, సేవాభావం తో పని చేసి అమరుల త్యాగాలకు సార్ధకతను చేకూర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకలను పురస్కరించుకునిఆదివారం జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపానికి, ప్రొఫెసర్ జయశంకర్ జయశంకర్ విగ్రహానికి ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పోలీసులచే గౌరవ మిగతా 8లో..



## దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న

# తెలంగాణ రాష్ట్రం

- అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- మేడారం మహా జాతర విజయవంతం
- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 2 (మేజర్ న్యూస్): రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు మిగతా 2లో..

జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం

# సమిష్టి కృషి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ , జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా ను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జాతీయ పతాకాన్ని మిగతా 8లో..

# అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా

మొదటి పేజీ తరువాయి..

ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగా రాష్ట్రం అన్ని రంగాల్లో దశ దిశలా వెలుగులు విరజిమ్ముతుందన్నారు. డిసెంబర్ లో అధికారం చేపట్టిన ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్ష లకే పెద్ద పీట వేసిందని చెప్పారు. నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 98,157 మంది అర్హులకు 9.76 కోట్లు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని







అందిచే దిశగా రూప కల్పన చేసిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అర్హులైన వారందరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం అమలు కు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎకరాకు 5 వేల చొప్పున పంట పట్టుబడిగా ఈ యాసంగి లో ఇప్పటి వరకు 1 లక్షా 45 వేల 44 మంది రైతులకు 132 కోట్ల 13 లక్ష ల 77 వేల 569 రూపాయలు రైతులకు పంట పెట్టుబడిని అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ , వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే , హనుమకొండ అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి..

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ఇలా త్రిపాఠి నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించు కుంటూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు పి.శ్రీజ , సిహెచ్ మహేందర్ జి, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, అదనపు ఎస్పీ సదానందం, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ తుల రవి, సివిల్ సప్లై మేనేజర్ బి.రాంపతి , కలెక్టరేట్ పరిపాల అధికారి అల్లం రాజకుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకల్లో వరంగల్ డిసిపి రవీందర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్....**

రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ లో గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ పి. ప్రావీణ్య, తదితరులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.



# గీసుగొండలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పలు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

గీసుగొండ జూన్2 (సూర్య): ఎన్నో పోరాటాలు,మరెన్నో ప్రాణత్యాగాలు, బతుకు కోసం,భాష కోసం,ఉద్యమంలా సాగిన సమరంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు గీసుగొండ మండలంలో ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ,ప్రజాప్రతినిధులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమగాని సౌజన్య జాతీయ





జెండాను ఆవిష్కరించారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో కృష్ణవేణి,ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వైద్యాధికారి మేకల అర్చన,తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రియాజుద్దీన్,పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ వెంకన్న,శాఖ గ్రంథాలయంలో చినబాబు జాతీయ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో వైస్ఎంపీపీ శ్రావ్య భరత్,నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,ఎంపిటీసీలు భిక్షపతి,గోపాల్,నాయకులు వీరగొని రాజ్ కుమార్,కార్యదర్శి వేణుప్రసాద్, మాజీ సర్పంచ్‌లు దౌడు బాబు,కోల కుమారస్వామి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్,వజ్ర రాజు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్ద వంగర 02సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఎగురావేసి మండల ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవా శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో అతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు బొమ్మెర బోయిన సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము వడ్డె కొత్తపల్లి ఎంపీటీసీ సాయిని ఝాన్సీ రవి చిట్యాల మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రహీం, పార్టీ ముఖ్య నాయకులు దేశెట్టి వెంకటనారాయణ, ఉడుత శ్యామ్ ముద్దెరబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలితమే ప్రత్యేక రాష్ట్రం

### గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్



గీసుగొండ జూన్2 మేజర్ న్యూస్ (సూర్య) : వరంగల్ జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితం,తెలంగాణ ప్రజల పోరాటాలు,బలిదానాలు, కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి తెలంగాణను అభివృద్ధి ముందుకు తీసుకెళ్లిందని అన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్

### గత పదేళ్ళపాటు కేసీఆర్ సుస్థిరపాలన
### ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించాలి
### 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మానిషా శివకుమార్

గీసుగొండ జూన్2 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధి ధర్మారం మున్సిపల్ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరుల త్యాగ ఫలమని,సకలజన సబ్బండ వర్గాలు రోడ్డు మీదికి వచ్చి సమైక్య పాలకుల వివక్షకి వ్యతిరేకంగా నీళ్లు,నిధులు,నియామకాలు ఎజెండాగా పోరాడి సాధించుకున్న తెలంగాణ గత పదేళ్లుగా సుస్థిరమైన సుపరిపాలన అందించి కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ముందుకు నడిపారని,అదే స్ఫూర్తితో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు మీద దృష్టి పెట్టి ప్రజలకి మెరుగైన పాలన అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సాధించి 10ఏళ్లు పూర్తి చేసుకున్న సంద



ర్భంగ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవాల్లో పాల్గొన్న కర్ణకంటి రాంమూర్తి



గీసుగొండ జూన్2 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని గీసుగొండ మండల జెఏసి ఛైర్మన్ గా పనిచేసిన కర్ణకంటి రాంమూర్తికి రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా ఆహ్వానం అందింది.ఈ మేరకు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్రా అవతరణ వేడుకలో ఉపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి తెలంగాణ ఉద్యమకారులతో కలసి పాల్గొన్నారు.

# నెక్కొండలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నెక్కొండ,జూన్ 02 మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నెక్కొండ మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాలను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పాటైన తెలంగాణ దశాబ్ద కాలంలో మరెన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, మరింత సంఘటితంగా ముందుకు సాగి అభివృద్ధి చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమేష్ నాయక్ ,పోలీస్ స్టేషన్ లో సిఐ చంద్రమోహన్ ఎస్ఐ మహేందర్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మారం రాము, అప్పల రావుపేట హైస్కూల్ లో హెచ్ఎం రవీందర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బక్కి అశోక్ జెండా ఎగర వేశారు. ఆయా కార్యక్రమాల్లో విజిలెన్స్ కమిటీ మెంబర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హరి ప్రసాద్, బండి శివ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,పోలీసులు, వివిధ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

-అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







మహబూబాబాద్ ప్రతినిధి, జూన్2,మేజర్ న్యూస్ (సూర్య): జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ,జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు.ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు సాకారం కావాలి

### తెలంగాణ ఉధ్యమ నాయకులు మేక సురేష్ రెడ్డి

కురవి జూన్ 2, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాకారం కోసం ఉద్యమ నాయకులు జాగరు కతతో ఉండాలని నాయకులు మేక సురేష్ రెడ్డి అన్నారు.ఆదివారం సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రముఖ న్యాయవాది మేక సురేష్ రెడ్డి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ బుక్క నాగరాజులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు ప్రముఖ న్యాయవాది మేక సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి ఉద్యమము తో సంబంధంలేని వారికి పరిపాలనలో పెద్దపీట వేయడం మూలంగా తెలంగాణ ఉద్యమకారులను అవమానించినట్టేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఎవరి దయాదాక్షిన్యాలతోనూ ఏ ఒక్కరో ఇద్దరో నాయకత్వం వహించినంత మాత్రాన రాష్ట్రం రాలేదని ఆయన అన్నారు.సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమంలో మమేకం కావడంతో అనేకమంది విద్యార్థి అమరవీరుల బలిదానాలతో రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న తురక రమేష్ కన్నె వెంకన్న దూది కట్ల సారయ్య బసవ కొమరయ్య నర్సింగ్గం గురవయ్య బొల్లం ఉప్పలయ్య కొలగాని శ్రీనివాస్,బుర్రసమ్మయ్య ,బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వెంకటాపురం నూగూరు జూన్ 2 మేజర్ న్యూస్ సూర్య: వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆదివారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జెండాను ఆవిష్కరించడం జరిగింది, అనంతరం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు పాల్గొని . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డిసెంబర్ 28, 1885 న బొంబాయిలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ స్థాపన జరిగిందని అన్నారు. ఈ దేశ స్వాతంత్రంతో పాటు సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను తొలిగించటానికి పోరాటం చేసి సాధించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడానికి డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యంగాన్నిరూపొందించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.భారతదేశంలో నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ఏ రోజుకూడా హింసను ప్రోత్సహించని ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని కొనియాడారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలు, మిశ్రమ ఆర్థిక విధానాలు,ప్లానింగ్ కమిషన్ తీసుకువచ్చి అభివృద్ధికి బాటలువేసింది కాంగ్రెస్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వివిధ భాగాలలో ఉంటూ భారతదేశ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న కార్యకర్తల మధ్య స్నేహ సుహృద్భావాలను పెంపొందించడం జాతి మత ప్రాంతపరమైన విభేదాలను తొలగించి జాతి ఐక్యత భావాలను పెంపొందించే లక్ష్యంగా 1885 డిసెంబర్ 28 న బొంబాయి లో కాంగ్రెస్ ఏర్పాటు జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకూ కాంగ్రెస్ పార్టీ అవే లక్ష్యాలకు పరితపిస్తుందని అన్నారు ఈ సందర్భంగా పుర ప్రముఖులు పల్నాటి మల్లయ్య ని, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొని ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న డెక్కా సత్యనారాయణ ని, వెంకటాపురం మండలం లో జూనియర్ కళాశాల సాధన కోసం క్రృషి చేసిన పిట్టా సాయి బాబా రెడ్డి ని పట్టు శాలువా తో ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాయం రమణ మండల ఉపాధ్యక్షులు మన్యం సునీల్ భద్రాచలం బీబ్లకు అధ్యక్షులు చిడెం సాంబశివరావు (శివ) కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసాని వేణు రమేష్ బాబు పల్నాటి ప్రకాష్ రావు పల్నాటి నాగేశ్వరరావు వేల్పూరి సత్యనారాయణ చిట్టెం టాకయ్య మురళిఎంపీటీసీ కొండపర్తి సీతాదేవి గార్లపాటి రవిమండల కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగ ఫలం తెలంగాణ రాష్ట్రం

### కురవి ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్

కురవి జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య): అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్ అన్నారు.ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కురవి మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత గౌరవ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు.ఎందరో పోరాట ఫలితంగా అరవై ఏళ్ల కల నిజమై అవతరించిన తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో అష్ట పథం లో అన్నదాత అగ్రపధానికి చేరిందని అన్నారు. అనతి కాలంలోనే అన్నపూర్ణ గామారిన తెలంగాణ ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో కరువు కోరల్లో చిక్కుకుని తండ్లాడుతుందని అన్నారు.రాజ ముద్రను మార్చడమంటే ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమేనని అన్నారు.నాడు కెసిఆర్ పాలనలో సంక్షేమ పథకాలతో సబ్బండ వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారనేది ఘంటా పథంగా చెప్పవచ్చని అన్నారు.ప్రజల ఆకాంక్షలణుగుణంగా పాలన జరుపకుండా కాలయాపన చేయడం సరికాదని అన్నారు.పచ్చని పసిడి హారం లా ఉన్న తెలంగాణ ఆరునెలల కాంగ్రెస్ పాలనలో ఎడారిలా మారిందని అన్నారు.తెగించి కొట్లాడి




తెచ్చుకున్న తెలంగాణ ఆగమైతాంటే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మార్పులు, చేర్పులు చేయడమే పాలన కాదని,ప్రజల సంక్షేమం కై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హితవు పలికారు. నాడు రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా సమైక్య వాదులకు వత్తాసు పలుకుతూ కాలయాపన చేసిన కాంగ్రెస్ పార్టీ వేలాది మంది బిడ్డలను పొట్టన పెట్టుకుందని అన్నారు.రాజముద్రలో అమరవీరుల స్థూపాన్నిచేర్చటంకాదు, అమరులకుటుం బాలను ,ఉద్యమకారులకుసరైన న్యాయం చేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రజలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

అనంతరం యంపిపి గుగులోత్ పద్మావతి రవి నాయక్ బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరబాబు,బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్,ఏపిఓ యాకాంబ్రం,విజయ లక్ష్మి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రాజు నాయక్,ఎంపిపి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య,మేక నాగిరెడ్డి, నూతక్కి నరసింహారావు, ఎంపిటిసిలు భాస్కర్, చల్లగుండ్ల గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంతం విజయ్,యూత్ మండల అధ్యక్షులు బానోత్ రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ రాము, సోషల్ మీడియా అధ్యక్షులు మాళోత్ సూర్య,పేర్ల గణేష్, యూత్ నాయకులు చింతమల్ల రాజు,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆత్మకూర్ జూన్ 02, (సూర్య న్యూస్): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యులు కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డిలు ఆదివారంకాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి ( రాజు) ,మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భయ్యా తిరుపతి కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల ఆత్మకూరు మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన భయ్యా మల్లికాంబ, పులి శేరు సమ్మయ్య, వల్లాల సత్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చే ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కు వెన్నంటుండి వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటామన్నారు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ముందు వారికి అండగానిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, నాయకులు కక్కర్ల రాజు మార్క రజినికర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిమ్మని దేవరాజ్, పరికరాల వాసు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెలిదె వెంకటేశ్వర్లు, బరుపట్ల కిరీటి, వడ్డేపల్లి ప్రసాద్, వెల్దే లక్ష్మణమూర్తి, కాడబోయిన రవి ,పాదిల సదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ అలివేణి నాగరాజు పెళ్లిరోజు వేడుకలలో పాల్గొన్న వాసవి క్లబ్ సభ్యులు



తొర్రూర్ జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ చకిలేల.అలివేణి నాగరాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలలో పాల్గొన్న తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల. అనిల్ కుమార్, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు దారం గాయత్రి మధు ,వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వాసవి క్లబ్ సభ్యులు చకిలేల. రాదమణిరాజ్, గుమ్మడవెల్లి .మధు, దారం. మధు, మహిళా క్లబ్ సభ్యులు పాల్గొని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపి, శాలువాతో సన్మానించి. శుభాకాంక్షలు తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గార్ల జూన్ 2 మేజర్ న్యూస్ (సూర్య): అమరవీరుల త్యాగాల ప్రతిఫలమే తెలంగాణ స్వరాష్ట్రము సిద్ధించిందని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తదనంతరం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, పిఏసిఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ భూక్యా నాగేశ్వరావు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ ఎంపీటీసీ ధనియాకుల రాజకుమారి బాపనపల్లి సుందర్ హతిరాం రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు




కన్నాయిగూడెం, జూన్02(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషనులో ఎస్ఐ సురేష్,రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ యం. డి. సలీం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అభినవ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయా కార్యాలయాల్లో సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.



# పంచముఖిలో ఎమ్మెల్యే రేవూరి పూజలు

గీసుగొండ జూన్2 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలోని గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా వారి సోదరులు ఎమ్మెల్యేకు ఘన





స్వాగతం పలికారు.పంచముఖ ఆంజనేయస్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందచేశారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమాగాని సౌజన్య,పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,టీపీసీసీ స్టేట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదే దయాకర్, ఎంపీటీసీలు గోపాల్, బిక్షపతి,యూత్ అధ్యక్షుడు రుద్రప్రసాద్, దూపాకి సంతోష్,తాటికొండ నరేందర్దొడు ప్రవీణ్, వజ్ర రాజు పాల్గొన్నారు

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెంకటాపురం నూగూరు జూన్ 2 మేజర్ న్యూస్: సూర్యవెంకటాపురం మండల పరిషత్ ప్రజా కార్యాలయం నందు ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ జాతీయ జెండాని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ దనుల పోరాటాల ఫలితంగా మన తెలంగాణ రాష్ట్రం సాధించుకుందామని, మన రాష్ట్రం ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా ప్రతి ఒక్క పౌరుడు కృషి






చేయాలని సూచించారు. త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మండల జడ్పిటిసి పాయం రమణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఎంపీటీసీలు కొండపర్తి సీతాదేవి గార్లపాటిరవి ఎల్ డిసి ఇరుప సత్యనారాయణ మండలపరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన మెపా కమిటీ సభ్యులు

ఆత్మకూర్ ,జూన్ 02, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండల,గ్రామానికి చెందిన ముదిరాజ్ నాయకులు ఆత్మకూరు ముదిరాజ్ మత్స్య శాఖ అధ్యక్షులు బయ్యా తిరుపతి, మత్స్య శాఖ డైరెక్టర్ బయ్యా కుమారస్వామి ముదిరాజ్ తల్లి బయ్యా మల్లికాంబ ఇటీవల కాలంలో అనారోగ్య రీత్యా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామ కృష్ణ ముదిరాజ్ ఆత్మకూరు మెపా అధ్యక్షులు తక్కల్లపల్లి తిరుపతి ,ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి, దామెర మండల అధ్యక్షులు తక్కల్ల నరేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మల్లికాంబ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎక్కడ ఏ ముదిరాజ్ కుటుంబాలు ఆపదలో ఉన్నా కలిసి కట్టుగా ఉండాలని కోరుతూ ఇలాంటి సందర్భాల్లో ముదిరాజ్ కుటుంబాలకి మనో ధైర్యం ఇవ్వాలని అందుకు మెపా ఏళ్ల వేళలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా ఆత్మకూరు మండల అద్యక్షులు తక్కల్లపల్లి తిరుపతి ముదిరాజ్ ,మండల మెపా ప్రధాన కార్యదర్శి బయ్యా పైడి ముదిరాజ్, మెపా మండల ఉపాధ్యక్షులు బయ్యా రవి కుమార్,దామెర మండల అధ్యక్షులు తక్కళ్ల నరేష్ ముదిరాజ్, శ్యామ్,రామకృష్ణ, మల్లికార్జున్ ముదిరాజ్ లతో పాటు గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు,కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



## విద్యుత్ తీగలు తగిలి ఆవు మృతి



చిట్యాల, జూన్ 2 మేజర్ న్యూస్: పశుగ్రాసం కోసం వెళ్ళిన ఒక ఆవు తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే ఆవు మృతి చెందిన ఘటన ఆదివారం మండలం లోని ముచినిపర్తి గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన కర్రే మహేందర్ రెడ్డి కి చెందిన పాడి ఆవు ఆదివారం పశుగ్రాసం కోసం ముచినిపర్తి శివారులోకి వెళ్ళింది.11 కెవి విద్యుత్ తీగలు తెగి పడి కింద పడటంతో అటుగా వెళ్లిన ఆవుకు విద్యుత్ తీగలు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని బాధిత రైతు కర్రే మహేందర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి ఆవు మృతి చెందడంతో జీవనోపాధి కోల్పోయినట్లు రైతు ఆవేధన వ్యక్తం చెందాడు. ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్ ,జూన్ 02, (సూర్య న్యూస్): అమెరికా పర్యటన ముగించుకొని ఆదివారం పరకాల క్యాంప్ కార్యాలయనికి విచ్చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరిప్రకాశ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కక్కెర్ల రాజు, మాజీ ఎంపీటీసీ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ మిర్యాల కుమార్, అల్వాల రవి తదితరులు ఉన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు



కాటారం, జూన్ 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు. బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి ఎంపీలు తెలంగాణ బిల్లుకు మద్దతు తెలియజేశారని తెలిపారు. బిజెపి ఎంపీ పార్లమెంటరీ నేత సుష్మా స్వరాజ్ పార్లమెంటులో కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి బిల్లు మద్దతు తెలియజేసి, తెలంగాణ బిల్లును పాస్ చేయించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయించిన ఘనత భారతీయ జనతా పార్టీది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఆత్మకూరి స్వామి యాదవ్, తోడే వీరన్న, గంట అంకన్న, దుర్గం తిరుపతి, డోలి ఆర్జయ్య, , కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్, రాజేశం రెడ్డి, సుదర్శన్, మంథని సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కేసముద్రం,జూన్ 2 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఓలం చంద్రమోహన్,తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ రాములు,రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, కేసముద్రం పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ వంశీధర్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నందు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, కేసముద్రం మండల విద్యా వనరుల కేంద్రం నందు కేసముద్రం స్టేషన్ హైస్కూల్ హెచ్ఎం బి.రాజు, పశు వైద్యశాల యందు పశు వైద్యాధికారి విజయ్ కుమార్, మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఆయా కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ రావుల శ్రీనాథ్ రెడ్డి, ఆగే వెంకన్న, ఏపీఎం రాజీర్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గొర్రె వెంకన్న, షేక్ మహమ్మద్ అలీ, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న,సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ సర్పంచులు బట్టు శ్రీనివాస్, ముదిగిరి సాంబయ్య, ఓలం రమేష్, చిదురాల వసంతరావు, చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచులు బానోత్ వెంకన్న,పోలేపాక నాగరాజు,ఎండీ ఆయబ్ ఖాన్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్,కల్లెం శ్రీనివాస్,మూల భులోక్ రెడ్డి, చీర వీరస్వామి,తరాల సుధాకర్, బానోత్ బాలు, ఎండీ నవాజ్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ తాజోద్దీన్, బాదవత్ సుమన్,వెలిశాల కమల్, షేక్ ముజ్జు, బనిషెట్టి వెంకటేష్,ఎండీ అలిమ్, కుమారస్వామి, యాదగిరి, పెద్దగొని రవి, మంకల సారయ్య, ఎలేందర్, బోడ విక్కీ, ధరంసోత్ సెవల్,ఆగే చిన్న వెంకన్న, ఉప్పునూతల శ్రీను, మాల్సూర్, మెట్టు రవీందర్, రామచందర్, బాల,బద్య,బాల్ మోహన్, మదా రమేష్, సుందర్ వెంకన్న,బాదావత్ అమృ కృష్ణ, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు పోలపల్లి వెంకట్ రెడ్డి, గండి శ్రీనివాస్, కొండ సురేష్, సామ సుధాకర్, నరేటి కొమరయ్య,సట్ల శ్రీనివాస్, కామగోని సారయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్, కళాధర్, శ్రవణ్,రాజేందర్, విక్రమ్ తోపాటు పలువురు అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగరవేసిన సొసైటీ చైర్మన్ ముద్దసాని



చెన్నారావుపేట జూన్ 2 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ముద్ధసాని సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జంగిలి రాజు, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, మహమ్మద్ బషీర్, ఇస్లావత్ గోపి, కంచ కోమల, గూల్ల కవిత, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సిబ్బంది మంచాల శ్రీనివాస్, మాసాడి రమేష్, సాదు కట్టారెడ్డి, కొలగాని రాఘవులు, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, జాటోతు రాజ్ కుమార్, జంగిలి ప్రదీప్ కుమార్, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట జూన్ 2 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో పాపయ్యపేట గ్రామానికి చెందిన మేడి రజిత–రమేష్ దంపతుల కూతుర్లు సహాస్ర–శతజ్ఞల నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# తెలంగాణ ఆవిర్భావ సంబరాలు



కాటారం, జూన్ 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లిగా తెలంగాణ చరిత్రలో సోనియా గాంధీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దుగ్గొండి, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం తిమ్మంపేటలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొట్టె రమేష్, కార్యదర్శి కొలిపాక భాస్కర్, ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్, గిన్నే స్వామి, కోమాండ్ల సూరారెడ్డి, చౌడారపు రాజు, దాసి నవీన్ ,మాజీ సర్పంచ్ అక్క పెల్లి సుధాకర్, శంకర్, రాజేందర్, సూరయ్య, కిట్టు మామునూరు స్వామి, సిఏలు రజిత ,కవిత గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్, సూరయ్య, బబుమియా, ఇక్బాల్, కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన కాంగ్రేస్ నాయకులు తాటికొండ నరేందర్



గీసుగొండ,జూన్ 02 మేజర్ న్యూస్ (సూర్య): అమెరిక పర్యటన ముగించుకుని పరకాల క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి గీసుగొండ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తాటికొండ నరేందర్ పుష్ప గుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావిద్,బోడకుంట్ల రాజు ఉన్నారు.

## అనారోగ్యంతో ఒకరి మృతి

### నివాళులర్పించిన ఏకలవ్య సంఘం బాధ్యులు



చెన్నారావుపేట జూన్ 2 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన రాయపురం సాయిలు(80) అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాధ్యులు ఆయన స్వగృహానికి చేరుకొని రాయపురం సాయిలు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.సాయిలు మృత దేహం పై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిలు కుమారులు సమ్మయ్య, సూరయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయంను అందించారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంఘం మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్య, ప్రధాన కార్యదర్శి పల్లకొండ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీను, పులిశేరు సమ్మయ్య, పులిశేరు వెంకటేష్, పల్ల కొండ పోశాలు, రామస్వామి, పల్లకొండ కార్తిక్, ఉపేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కేసముద్రం, జూన్ 2 ,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ జెడ్పీ హైస్కూల్ 2004-05 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అమినాపురం రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యుడు డి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలాంటి సమ్మేళనం ద్వారా కలుసుకొని ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకోవాలని సూచించారు. పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకు వెళ తుందని అన్నారు. అనంతరం హెచ్ఎం తోపాటు ఆ బ్యాచ్ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు ఉప్పల వీరయ్య, మరింగంటి రామానుజా చారి, శాలువా వెంకటయ్య, పెండెం రాజవీరు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, బిల్లిపెల్లి లక్ష్మారెడ్డి, సాయిలు, బండారు మధు ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పల్లవి, రమేష్, ప్రవీణ్, అక్బర్, రాజు, యాకయ్య, సాగర్, సంతోష్, బాలునాయక్, కుమారస్వామి, మల్లేష్, ధనశేఖరాచారి, ఓ.కవిత, సరిత, జులేఖ, చందన, జె.కవిత, పి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం సమిష్టి కృషి



మొదటి పేజీ తరువాయి..

ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని 11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భంలో జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన స్వాతంత్య సమరయోధులకు,ప్రజాప్రతినిధులకు న్యాయమూర్తుల కు, అధికారులకు, అనధికారులకు, కవులకు, కళాకారులకు,ఉద్యమకారులకు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మికలకు, కర్షకులకు,విద్యార్థినీ విద్యార్థులకు మరియు ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు 60 ఏళ్లుగా చేసిన పోరాటం విజయవంతమై జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిం దన్నారు.రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం మనందరం సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉందని,ఆరు దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంటూ దేశానిక ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధితో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నాం. సర్కారు వైద్యంలో పెనుమార్పులు తెచ్చాం. ఇంటింటికి త్రాగునీరు, రైతాంగానికి చేసిన మేలు, మహిళా సంక్షేమం, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, వ్యవసాయంలో సాధించిన విజయాలు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని,జిల్లాలో వచ్చే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు





పడి, పంటలు కలకలలాడుతూ ఉండాలని, రైతులకు మంచి జరిగి ఆర్థికంగా పురోగతి సాధించాలనికోరుకున్నారు. 2024 మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో జనగామ జిల్లా నుండి 6692 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6569 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని,అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లాలో 10551 మంది విద్యార్థులు రాయగా 6594 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధిస్తున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మనందరం కలసికట్టుగా అంకితభావంతో పనిచేసి అమరుల త్యాగాలకు గుర్తింపుని తీసుకొద్దామన్నారు.జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేస్తున్నాం





మొదటి పేజీ తరువాయి..

వందన స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని అన్నారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించారు. ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు విరజిమ్ముతూ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమ కారులకు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా, పెద్దలందరికీ పేరు పేరునా ప్రణామాలు తెలిపారు.పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు జవాబు దారీగా ఉండే ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పామని, దీంతో ప్రజలు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించించామని అందులో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి ఈ సంవత్సరం జనవరి 6 వరకు ప్రజల నుండి లక్షా 30 వేల దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 48 కోట్ల 76 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్య సేవలకు



ప్రభుత్వం అత్యంత ప్రాధానమిచ్చిందని, ఇందుకు ఆరోగ్య శ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచ్చినట్లు తెలిపారు.అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకానికి 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగ దారులందరికీ జీరో బిల్లులు జారీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి నుండి ఇప్పటి వరకు 42 లక్షల 48 వేల కుటుంబాలకు ప్రతి నెలా ఉచితంగా గృహ విద్యుత్ ను అందించినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనివల్ల వంటింటి మహిళలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు.తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టామని అన్నారు. జిల్లాలో 422 పాఠశాలల్లో 16 కోట్లతో చేపట్టిన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.శాసనసభ, పార్లమెంటు, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని అన్నారు. కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ ముగియనున్న నేపథ్యంలో మనందరం పరిపాలనకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతాలు నిరుపేదలు, నిరక్ష్యరాస్యులు అధికంగా ఉన్న మన జిల్లాలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అందరం సీనియర్, జూనియర్ అన్న తేడా లేకుండా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని, అంకితభావం, సేవా భావంతో పనిచేసి అమరుల త్యాగాలకు సార్థకతను చేకూర్చుదామని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.